


# ఓజీ మేకర్స్ తప్పు చేస్తున్నారా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన అప్ కమింగ్ పాన్ఇండియా చిత్రం ఓజీ కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. డైరెక్టర్ సుజీత్ ఈ సినిమాను గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కించారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఈ సినిమాలో విలన్ గా కనిపించానున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న థియేటర్లో విడుదల కానుంది. అంటే కేవలం మూడు వారాల సమయం మాత్రమే ఉంది. ఈ క్రమంలోనే ఓజీ ప్రీ బుకింగ్స్ లో దూసుకుపోతోంది. అయితే సెప్టెంబర్ 2న, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ాఉ మేకర్స్ అభిమానులల్లో జోష్ నింపేందుకు స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేసింది. ప్రత్యేక ాఉ లబ ాఓఎ గ్లింప్స్ వీడియోను విడుదల చేసి ఫ్యాన్స్ లో ఇంకా అంచనాలు తారా స్థాయికి చేర్చింది. ఈ గ్లింప్స్ వీడియో కు సు?పర్ రెస్పాన్స్ వచ్చింది. ఇది సినిమాపై ఇప్పటికే ఉన్న అంచనాలను రెట్టింపు చేసింది. తెలుగు వెర్షన్ తర్వాత రెండు రోజుల గ్యాప్ తర్వాత మేకర్స్ అదే ాఉ లబ ాఓఎ గ్లింప్స్ ను తమిళం, హిందీ వెర్షన్ల లోనూ విడుదల చేశారు. అక్కడి ఆడియెన్స్ కు కూడా గ్లింప్స్ నచ్చాయి. కానీ, వీడియో చూసిన తర్వాత హిందీ ఆడియెన్స్ కు అర్థమైంది ఏంటంటే... ఈ సినిమా కథలో ఎక్కువ భాగం ముంబైలో జరుగుతుందని. అయితే బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్నప్పటికీ.. హిందీ బెల్ట్ లో సినిమాకు మంచి ప్రమోషన్స్ చేయలేదని అక్కడి అభిమానులు ఫీల్ అవుతున్నారు. అందుకే అలా కాకుండా సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ను తెలుగుతోపాటు హిందీలోనూ ఒకేసారి రిలీజ్ చేస్తే ప్రయోజనం ఉంటుంది. పవన్ -ఇమ్రాన్ ఇద్దరూ నటించిన ాఉ లబ ాఓఎ పాత్రలకు ఒకే లెవెల్ ఆదరణ దక్కుతుంది. అదే స్థాయిలో ప్రమోషన్ చేసినట్లవుతుంది. ఇక సనాతన ధర్మ పరి రక్షకుడిగా ఇటీవల నార్త్ లో విడుదలైన హరి హర వీర మల్లుకు పెద్దగా రెస్పాన్స్ రాలేదు. ఇక ఇప్పు?డు ాఉ సినిమా ఈ బార్డర్లను బద్దలు కొట్టి పాన్ఇండియా రేంజ్ లో పవన్ కళ్యాణ్ ను స్టార్ గా చేస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. అంచనాలు కూడా ఆ రేంజ్ లో ఉండడంతో ఇది జరగడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ, ఉన్న ఈ మూడు వారాల టైమ్ ను మేకర్స్ హిందీలోనూ ప్రమోషన్స్ కు ఉపయోగించుకోవాలి. అప్పుడే ఓజీ హిందీలోనూ ఆదరణ దక్కించుకునే ఛాన్స్ ఉంటుంది.

# బుచ్చి ప్లానింగే ప్లానింగు!

ఆచార్య, గేమ్ ఛేంజర్ సినిమాలతో వరుస ఫ్లాపులు అందుకున్న రామ్ చరణ్ నెక్ట్స్ మూవీతో ఎలాగైనా సాలిడ్ హిట్ కొట్టాలని నిర్ణయించుకుని పెద్ది సినిమాను చేస్తున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ముందు నుంచి భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. రిలీజ్ డేట్ టార్గెట్ కోసం పరుగులు విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది మార్చి 27కు రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. రీసెంట్ గా మైసూర్ షెడ్యూల్ లో ఇంట్రడక్షన్ సాంగ్ ను తెరకెక్కించిన చిత్ర యూనిట్ ఇప్పుడు కొత్త షెడ్యూల్ కోసం హైదరాబాద్ కు వచ్చింది. అయితే ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్డేట్ ను మేకర్స్ అందించారు. 50% షూటింగ్ పూర్తి చేసుకున్న పెద్ది పెద్ది సినిమా షూటింగ్ తో పాటూ ఎడిటింగ్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతుందని, ఇప్పటికే ఈ సినిమా 50% షూటింగ్ ను పూర్తి చేసుకుందని చిత్ర యూనిట్ తెలిపింది. దాంతో పాటూ డైరెక్టర్ బుచ్చిబాబు, డీఓపీ రత్నవేలు, ఎడిటర్ నవీన్ నూలి కలిసి దిగిన ఓ ఫోటోను షేర్ చేశారు. పెద్ది సినిమాకు నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతల్ని తీసుకోగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేస్తున్నారు. పెద్ది షూటింగ్ రీసెంట్ గానే మొదలుపెట్టినప్పటికీ, బుచ్చిబాబు ముందు నుంచి ఈ సినిమా కోసం అన్నీ



సరిగ్గా ప్లాన్ చేసుకోవడంతో షూటింగ్ చకచకా పూర్తవుతూ వస్తుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తుండగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాయి.

# 60 కోట్ల భారీ స్కామ్.. శిల్పా శెట్టి – రాజ్ కుంద్రా దంపతులకు పోలీసులు షాక్!

బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా చలామణి అవుతున్న శిల్పా శెట్టి.. బాలీవుడ్ లోనే కాదు ఇటు టాలీవుడ్ లో కూడా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా వెంకటేష్ హీరోగా వచ్చిన 'సాహస వీరుడు సాగర కన్య' సినిమాతో ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. మంగళూరుకి చెందిన ఈమె ఇక్కడి మూలాలను వదిలేసి బాలీవుడ్ లో సెటిల్ అయిపోయింది. అక్కడే ప్రముఖ వ్యాపారవేత్త రాజ్ కుంద్రాను వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలు.. మరొకవైపు బిజినెస్ అంటూ బిజీగా కెరియర్ ను కొనసాగించిన ఈమె జీవితంలో అనూహ్య మలుపులు చోటుచేసుకున్నాయి. శిల్పా శెట్టి - రాజ్ కుంద్రా దంపతులకు పోలీసులు షాక్.. ముఖ్యంగా ఈమె భర్త రాజ్ కుంద్రా అశ్లీల కేసులో ఇరుక్కోవడమే కాకుండా.. జైలు జీవితం కూడా అనుభవించారు. ఇప్పుడు మరొక కేసులో ఇరుక్కోవడం సంచలనంగా మారింది. ఏకంగా రూ.60 కోట్ల భారీ స్కామ్ కేసులో ఈ జంట ఇరుక్కున్నారు. అలాంటి ఈ జంటకు ఇప్పుడు పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి మరో షాక్ ఇచ్చారు అని చెప్పవచ్చు. అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.. శిల్ప దంపతులకు లుకౌట్ నోటీసులు.. ? తాజాగా ముంబై కి చెందిన వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారనే ఆరోపణలు ఈ జంటపై ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేసు కూడా నమోదయింది. ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ఈ జంట ట్రావెల్ లాగ్ లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కేసు విచారణ సమయంలో దేశం విడిచి పోకుండా ఉండేందుకు ఇప్పుడు వీరికి లుకౌట్ నోటీసులు జారీ చేయబోతున్నారట. సాధారణంగా కేసు విచారణ సమయంలో నేరస్తులు దేశం విడిచిపోకుండా ఉండేందుకు ఇలాంటి నోటీసులు జారీ చేస్తూ ఉంటారు. ఇప్పుడు అందులో భాగంగానే ఒక బిజినెస్ మాన్ ను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నిందితులుగా ఉన్న శిల్పా శెట్టి– రాజ్ కుంద్రా తరచూ విదేశాలకు వెళుతూ ఉంటారు. అందుకే ఇప్పుడు



వారు ఎక్కడికి వెళ్లకుండా ఈ లుకౌట్ నోటీసులు ఇవ్వడానికి పోలీసులు సిద్ధమైనట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. ఏంటా 60 కోట్ల స్కామ్? ఏంటా 60 కోట్ల స్కామ్ అనే విషయానికి వస్తే.. ముంబైకి చెందిన వ్యాపారవేత్త , లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారి.. శిల్పా - రాజ్ కుంద్రా దంపతులపై ఆరోపణలు చేశారు. 2015 - 2023 మధ్యకాలంలో శిల్పా శెట్టి దంపతులు రూ.60 కోట్ల మేరా తనను మోసం చేశారని ఆరోపిస్తూ ఆయన పోలీసులను ఆశ్రయించారు. తమ వ్యాపార సంస్థలను విస్తరించడానికి ఆ డబ్బును తాను పెట్టుబడిగా పెట్టానని.. కానీ ఆ డబ్బును వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశారు అని దీపక్ తెలిపారు. నమ్మించి మోసం చేశారు.. ఇకపోతే రాజేష్ ఆర్య అనే ఒక వ్యక్తి ద్వారా వీరు తనకు పరిచయమయ్యారని, ఆ సమయంలో వారు బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్ అనే హోమ్ షాపింగ్ కంపెనీకి డైరెక్టర్లుగా ఉండే వారిని కంపెనీలో 87.6% వారిదేనని దీపక్ తెలిపారు.. "మొదట 75 కోట్లు 12 శాతం వడ్డీతో కావాలని కోరారు. కానీ పన్నుల భారం నుంచి తప్పించుకోవడానికి రుణం బదులుగా పెట్టుబడిగా మార్చాలని నన్ను ఒప్పించారు. నెలవారీ రాబడి ఇవ్వకపోగా అసలు కూడా తిరిగి ఇవ్వలేదు. వీరి మాటలు నమ్మి 2015 ఏప్రిల్ లో రూ.31.9 కోట్లు, అదే ఏడాది సెప్టెంబర్ లో రూ.28.53 కోట్లు బదిలీ చేశాను" అని దీపక్ కొఠారి ఎఫ్ఐఆర్లో తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులోనే ఇరుక్కున్న ఈ జంటకు పోలీసులు లుకౌట్ నోటీస్ జారీ చేయబోతున్నట్లు సమాచారం.



# పాలక్ అందచందాలకు పరేషాన్

ప్రముఖ టీవీ నటి శ్వేతా తివారీ నటవారసురాలు పాలక్ తివారీ పరిచయం అవసరం లేదు. సైఫ్ అలీఖాన్ నటవారసుడు ఇబ్రహీం అలీఖాన్ గాళ్ ఫ్రెండ్ గా ఈ అమ్మడి పేరు ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలిచింది. పాలక్ బిజ్లీ బిజ్లీ అనే మ్యూజిక్ వీడియోతో వెలుగులోకి వచ్చింది. అటుపై సల్మాన్ ఖాన్‌తో కలిసి 'కిసి కా భాయ్ కిసి కి జాన్' (2023) చిత్రంతో తెరంగేట్రం చేసింది. హారర్ థ్రిల్లర్ చిత్రం 'ది భూత్నీ' (2025), రోమియో ా3లలో కూడా నటించింది. స్టార్ కిడ్ అయినా పాలక్ తనకు తానుగా సినీ రంగంలో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. సుహానా ఖాన్, అనన్య పాండే వంటి సహనటీమణులతో పోలుస్తూ నేపో కిడ్ అనే ట్యాగ్ ని మోయాల్సి వస్తున్నా, తాను స్వయంకృషితో ఎదగాలనే పట్టుదలను కనబరుస్తోంది. కానీ ఇప్పటికీ పాలక్ ఆరంభ కష్టాలను ఎదుర్కొంటోంది. అయితే పాలక్ పేరు ఇటీవల ఇబ్రహీంతో డేటింగ్ వ్యవహారమై ఎక్కువగా ప్రచారంలోకి రావడంతో తన తండ్రి (తల్లి నుంచి విడిపోయారు) రాజా చౌదరి కుమార్తెకు సూచిస్తూ.. డేటింగుల కంటే నటన, హార్డ్ వర్క్‌పై దృష్టి సారించాలని అన్నారు. మరోవైపు పాలక్ ఇతర నటీమణులతో పోటీపడుతూ సోషల్ మీడియా ల్లో వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా పాలక్ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారింది. పాలక్ అందమైన నియాన్ గ్రీన్ ఫ్రాక్ లో ముచ్చటగా కనిపిస్తోంది. ఇది జీక్యూ ఇండియా కోసం ఫోటోషూట్ అంటూ పాలక్ వెల్లడించింది. దీనిలో హాఫ్ షోల్డర్ డ్రెస్ లో పాలక్ అందచందాల ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే ఇటీవలి వరుస ఫోటోషూట్లను పరిశీలిస్తే, పాలక్ పూర్తిగా నటనా కెరీర్ కంటే ఫోటోషూట్లపైనే ఫోకస్ చేస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. అయితే అన్నిటికీ చెక్ పెట్టే ఒక గ్రేట్ ఛాన్స్ కోసం పాలక్ ఎదురు చూస్తోంది. ఈ భామ కెమెరా ఎదుట అడుగుపెట్టడానికి ముందే యాంటిమ్: ది ఫైనల్ ట్రూత్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పనిచేసింది. మునుముందు నటిగా పెద్ద స్థానం కోసం ప్రయత్నిస్తోంది. దానికి పరిస్థితులు సహకరించాల్సి ఉంది. తన జాతకాన్ని మార్చే ఆ ఒక్క ఛాన్స్ కోసమే ఈ వెయిటింగ్.



